## మానవత్వాన్ని చాటుకున్న కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్



నలగొండ --ఆగస్టు 13 (సత్య నిష్ఠ )

అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్. నల్లగొండ పట్టణంలోని పెద్దబండ 20వ డివిజన్ కు చెందిన శాంతి అనాధల వృద్ధాశ్రమం లో, మునుగోడు మండలం ఎట్టెల్లి గ్రామానికి చెందిన కడారి ఎల్లమ్మ తనకు ఎవరూ లేకపోవడంతో గత ఐదేళ్ల నుంచి శాంతి వృద్ధాశ్రమంలో ఉంటుంది. గురువారం తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందింది. ఇట్టి విషయాన్ని శాంతి మహిళా వృద్ధాశ్రమం నిర్వాహకురాలు పిచ్చమ్మ, 20వ డివిజన్ కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్ కు తెలియజేయగా, దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించారు.


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

14 శుక్రవారం ఆగస్టు 2026 పేజీలు: 3


## సమరయోధుల స్ఫూర్తితో
# దేశభక్తిని పెంపొందించుకోవాలి

- **అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి**
- **హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ఎం జి యూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్**
- **పోరాటయోధులపై సీబీసీ ఆధ్వర్యంలో రెండురోజుల ఫోటో ఎగ్జిబిషన్**

నల్లగొండ -ఆగస్టు 13 (సత్యనిష్ఠ)

దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన సమర యోధుల గురించి తెలుసుకొని వారి స్ఫూర్తితో నేటి యువత దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ పిలుపునిచ్చారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో గురువారం హర్ ఘర్ తిరంగా ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేసింది. ఇందులో భాగంగా జాతీయ పతాకం రూపకల్పన క్రమంతోపాటు తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులపై విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్.ఎస్.ఎస్ భాగస్వామ్యంతో ఏర్పాటుచేసిన ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన వీసీ అనంతరం మాట్లాడుతూ స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలను కాపాడటంతో



పాటు దేశ అభివృద్ధిలో యువత క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నేటి ఉన్నత విద్యాసంస్థలలో విద్యార్థులు చదువుల్లో ముందుండి జీవితంలో నైపుణ్యంతో కూడిన వృత్తులలో స్థిర పడటం ద్వారా దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావడమే అసలైన దేశభక్తికి నిదర్శనం అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండజిల్లాలో దేశంలో కోసం, తెలంగాణ విముక్తి కోసం జీవితాలను త్యాగం చేసిన సమరయోధుల గురించి నేటి తరం పూర్తిగా తెలుసుకోవాలని కోరారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ మన విధులకు సక్రమంగా నిర్వహించడమే దేశ సేవకు నిదర్శనం అన్నారు. సీబీసీ సహాయ సంచాలకులు జి.కోటేశ్వర్‌రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.అంజిరెడ్డి మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో విద్యార్థులంతా పాల్గొనాలని సూచించారు. కామర్స్ కళాశాల ప్రిన్స్‌పాల్ జె.సురేష్ రెడ్డి మాట్లడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా మన దేశభక్తిని చాటుకోవడానికి సరైన అవకాశం ఏర్పడింది అన్నారు. ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట రమణ రెడ్డి, ఎన్ సీసీ లెఫ్ట్‌నెంట్ డాక్టర్ మచ్చేంద్రలు మాట్లాడుతూ సమాజ సేవలో భాగం కావడమే దేశభక్తికి మరో రూపమని చెప్పారు. సోషల్ వర్క్ అధ్యాపకులు డాక్టర్ ఎం.మధు మాట్లాడుతూ ఉద్యమాలకు ఎంతో ప్రసిద్ధి చెందిన నల్గొండజిల్లాలో శాంతి కి, జ్ఞాన వ్యాప్తికి అంతే ప్రసిద్ధి చెందిన ది అని పేర్కొన్నారు. వందల ఏళ్ల క్రితమే నాగార్జునుడు విశ్వవిద్యాలయం స్థాపించిన ప్రాంతంలో పుట్టిన మనమంతా దేశ ప్రగతిలో ముందుండాలని పిలుపునిచ్చారు. రెండురోజులపాటు కొనసాగనున్న ఈ ఫోటో ఎగ్జిబిషన్లో జాతీయ పతాకం రూపకల్పనతోపాటు స్వాతంత్ర్య సమరయోధులు స్వామి రామానందతీర్థ, రావి నారాయణ రెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి, రాంజీ గోండు, కొమురం భీం, దేవులపల్లి వెంకటేశ్వర రావు తదితర 30 మంది సమరయోధుల వివరాలు పొందుపరిచారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు వీసీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ముత్యాలమ్మ బోనాలు



శాలిగౌరారం ఆగస్టు 13 (సత్య నిష్ఠ): శాలిగౌరారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ముత్యాలమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు.గురువారం డప్పుల మోత, భజాబజంత్రీలతో, డిజె సౌండ్ సిస్టమ్ తో పిల్లలు, యువకులు నృత్యాలు చేసుకుంటూ వెళ్లారు. మహిళలు బోనాలు ఎత్తుకొని భక్తి శ్రద్ధలతో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకొన్నారు. ంంంంనైవేద్యం సమర్పించి దీవించమ్మా. ముత్యాలమ్మా తల్లీ అంటూ తమ మొక్కులు తీర్చుకున్నారు. ముత్యాలమ్మ వద్ద ప్రజలు కోళ్లను బలిచారు.

## తప్పుడు ప్రచారం మానుకోవాలి



**వి.ఆర్ పురం-సత్యనిష్ఠ :** పోలవరం జిల్లా వి.ఆర్ పురం మండలం చిన్న మట్టపల్లి పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ పిట్ట రామారావు ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కోటంజయరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే శిరీష దేవి గారు 12 తేదీన చింతరేగుపల్లి గ్రామంలో పర్యటించి కనీసం ముంపుకి గురైన కుటుంబాలను కూడా చూడకుండా కనీసం ఎలా ఉన్నారు అని కూడా పలకరించకుండా పార్టీ జండా ఎగరవేయటానికి వచ్చినట్టుగా ఉంది కనీసం ప్రజా సమస్యలు పట్టించుకోని కూటమి ఎమ్మెల్యే శిరీష దేవి గారిని సవాల్ చేస్తూ అడుగుతున్నం గత సంవత్సరంలో ఇదే ఎమ్మెల్యే గోదావరి వరద డబ్బులు 3000 రూపాయలు ప్రతి రేషన్ కార్డు ఉన్నవారికి ఎకౌంట్లు అమౌంట్ వేస్తాము అని చెప్పిన ఎమ్మెల్యే ముఖం చాటేసి ఇప్పుడు ప్రజలకు కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా వున్నది అంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని మొన్న రీసెంట్ గా ముంపుకి గురైతే కనీసం ముంపు కు గురైన కుటుంబాలకు ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సాయ సహకారం అందించిన దాఖలు లేవు మరి ఎమ్మెల్యే వచ్చి ప్రజలకు ఏమి సందేశం ఇచ్చినరు పేపర్ ప్రకటనలో మీరు కోరుకున్న చోటే పునర్వాసం కల్పిస్తామంటున్న ఎమ్మెల్యే గారు చెప్పటం బాగానే వుంది కానీ చింతరేగుపల్లి గుండుగూడెం గ్రామానికి చెందిన మేము అధికారులు దగ్గరికి వెళ్లి కోరుకున్నచోట ఇవ్వమని ఎన్నోసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోని అధికారులు మరి కూటమి ప్రభుత్వం మరి ఇప్పుడు ఎమ్మెల్యే గారు మీరు కోరుకున్న చోటే ఇస్తామని చెప్పటం విడ్డూరంఉంది ఎందుకంటే మేము కోరుకున్న చోటే ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వివరిస్తున్న కూటమి ప్రభుత్వం మరి ప్రజలని మాయమాటలతో చెప్పటం కాదు నిజంగా కోరుకున్న చోటే ఇస్తామంటే ముందుగా మా గుండెగూడెం గ్రామస్తులకు కోరుకున్న చోట చూపించండి మీరన్న మాటకి కట్టుబడి వుండండి అంతేగాని మాయమాటలతోటి కాలయాపటం చేయొద్దని ప్రజల తరఫున కోరుతున్నాం అలాగే న్యాయం చేయాల్సిన కూటమి ప్రభుత్వం మరి ఇబ్బంది పడుతూ గోదావరి కష్టాలు చూసిన ప్రజల సమస్యను అడిగి తెలుసుకోటానికి కూడా టైం కేటాయించని ఎమ్మెల్యే గారిని అడుగుతున్నం మరి గతంలో హామీలు ఇచ్చి ఇప్పుడు చేయకపోవడం వల్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందని ముందుగానే గ్రహించిన ఎమ్మెల్యే ప్రజలు ఎమ్మెల్యే ఎన్నుకున్న పాపానికి ప్రజలు ఇప్పుడు తెలుసుకున్నారు ఇప్పటికైనా రాబోయే ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని ప్రజల తరఫున మేం ఖండిస్తున్నాం అలాగే చింతరేగుపల్లి గ్రామంలో టిడిపి పార్టీలో జాయిన్ అవుతారని టిడిపి నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఖండిస్తున్న ఈ కార్యక్రమంలో ముత్యాల మురళి జిల్లా ఋ పతినిధి గుటాల ముత్యాలరావు రైతు విభాగ అధ్యక్షుడు మజీ వార్డ్ మెంబర్ గుటాల నవీన్ కుమార్ సవలం దుర్గ ప్రసాద్ ఉయక లక్ష్మణరావు కోట్ల సాయి ముత్యల. వెంకన్న కోటీ పల్లి దుర్గరావు సోడి రామారావు కటి రామారావు మడివి దుర్గరావు వడ్లాణపు అంజన్ రావు గూటాల జయరాజు గూటాల దుర్గాప్రసాద్ కట్టం తిరుపతిరావు గూటాల దుర్గరావు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## టిఎఫ్ఎ ఆధ్వర్యంలో జూనియర్ బాలుర రాష్ట్రస్థాయి ఫుట్బాల్ సెలక్షన్స్





నల్లగొండ – ఆగస్టు 13(సత్య నిష్ఠ) అతి త్వరలో జూనియర్స్ బాలుర ఫుట్బాల్ సెలక్షన్స్ ను తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించనున్నారని ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన బాలుర ఫుట్బాల్ ప్లేయర్స్ 01.01.2011 నుండి 31.12.2012 మధ్యన జన్మించిన వారు అర్హులని తెలియజేస్తూ, పూర్తి వివరాలకు 94403 74027 నెంబర్ను సంప్రదించాలని బొమ్మపాల గిరిబాబు తెలిపారు.



## న్యాయవాదిపై హత్యాయత్నానికి నిరసనగా విధులు బహిష్కరణ



కోదాడ – ఆగస్టు 13 (సత్యనిష్ఠ),నాగర్‌కర్నూల్ కోర్టులో సీనియర్ న్యాయవాది గా పని చేస్తున్న వేమ గోపాల్‌రావు పై ఈ నెల 11న జరిగిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తూ కోదాడ కోర్టు లోని న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించారు. ?ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహా రావు మాట్లాడుతూ సమాజం లో న్యాయవాదుల పై హత్యా యత్నాలు, దాడులు మరియు బెదిరింపులు రోజు రోజుకూ పెరిగి పోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసు కోవాలని, న్యాయ వాదులకు పూర్తి స్థాయి రక్షణ కల్పించేలా ప్రభుత్వం, పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తీర్మానం చేసి సంబంధిత అధికారులకు పంపినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వేజెల్ల రంగారావు, రంజాన్ పాషా, సిలివేరు వెంకటేశ్వర్లు , కోదూరు వెంకటేశ్వర్లు, సీతా రామరాజు, ఉయ్యాల నర్సయ్య, దావీదు, నాగరాజు, నవీన్, ఎం.డి. ఉస్సేన్, హేమలత, శిల్పా, సంధ్య, గోవర్ధన్, రియాజ్, తాటి మురళి, పెద్దబాబు, వెంకటేశ్వర బాబు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న 10,814కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి

- జిల్లా కలెక్టరేట్ ముట్టడి కదం తొక్కిన వేలాది మంది విద్యార్థులు
- బకాయిలు విడుదల చేయకపోతే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను రోడ్లపై తిరగనివ్వం
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు





నల్గొండ- ఆగస్టు 13( సత్యనిష్ఠ) తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలు నిర్వహించారు. వేలాది మంది విద్యార్థులు రోడ్లపైకి వచ్చి తమకు రావాల్సిన స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను వెంటనే విడుదల చేయాలని నినదించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులు స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌పై ఆధారపడి ఉన్నాయని అన్నారు. సంవత్సరాల తరబడి ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉంచడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. ఫీజులు చెల్లించకపోతే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ప్రైవేట్ విద్యాసంస్థలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, దీనిపై ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని అన్నారు. విద్యార్థుల ఫీజులు చెల్లించేందుకు నిధులు లేవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెబుతోందని, అయితే ఇతర ప్రచార కార్యక్రమాలు, ఎన్నికల సందర్భంగా భారీ మొత్తంలో పత్రికలు, టెలివిజన్‌లలో ప్రకటనలు ఇవ్వడానికి నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని నాగరాజు ప్రశ్నించారు. విద్యార్థుల చదువులకు నిధులు లేవని చెప్పడం ప్రభుత్వ ప్రాధాన్యతలను స్పష్టంగా తెలియజేస్తోందని విమర్శించారు. “విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి. లేకపోతే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై తిరగనివ్వం. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం” అని టి. నాగరాజు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని నాగరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో... డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సైదా నాయక్, బుడిగ వెంకటేష్ కోరే రమేష్, రవీందర్ , కిరణ్, జగన్, ప్రణీత్ ,అదిల్ నవదీప్ ,ఝాన్సీ, లోహి వర్షిత్ సాయి, హరీష్ చంటి జయరాం పరమేష్ వేణు చారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించ కుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ



కోదాడ-ఆగస్టు13 (సత్యానిష్ఠ) దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించా లని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పీసీ) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాలుగు దశల పోరాట కార్యక్రమానికి పిలుపునిచ్చింది. 2వ, దశ పోరాట కార్యక్రమ లో భాగంగా మండల గిర్దవర్ నడిగూడెం ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం సమర్పించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు మాట్లాడు తూ పిఆర్సి ని వెంటనే అమలు పరచాలని, పెండింగ్లో ఉన్న 6 డి ఏ లను వెంటనే మంజూరు చేయాలని, ఉపాధ్యాయ ఉద్యోగుల, పెన్షనర్ల పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులు మంజూరు ఆయ్యే వరకు ప్రతి నెల 2000 కోట్ల రూపాయలు కేటాయించా లని కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చి నప్పటికీ 2003 డీఎస్సీ ఉపాధ్యాయు లకు పాత పెన్షన్ వర్తింప చేయాలని, హెల్త్ కార్డులు సక్రమంగా అమలు పరచాలని అశాస్త్రీయంగా ఉన్న 25 జీవో సవరించాలని, పర్యవేక్షకు పోస్టులు భర్తీ చేయాలని, కేజీబీవీ, మోడల్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని 29 డిమాండ్ల తో కూడిన మెమొరాండము ను మండల గిర్దావర్ కొండపల్లి గోపాలకృష్ణ గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఫ్ మండల ప్రధాన కార్యదర్శి కామల్ల గోపయ్య, టిపిటిఎఫ్ మండల బాధ్యులు ఎండి మౌలానా, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు కత్తి వెంకటేశ్వర్లు, మండల టీజీయూఎస్ అధ్యక్షులు బి సైదులు,టిఎన్జిఓ మండల అధ్యక్షులు చిలకల ఉపేందర్ సీనియర్ నాయకులు గోపతి ఉపేందర్రావు, పట్ల శ్రీధర్, తోడేటి బాబు, ఏపూరి పర్వతాలు, బిల్లే వెంకటేశ్వర్లు, రాయపూడి సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## ధరల కనుగుణంగా కార్మికుల రోజువారి కూలి పెరగాలి



- **కార్మికులకు అండ సిఐటియు జెండా**
- **ముత్యాలు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు**

**కోదాడ - ఆగస్టు 13 (సత్యానిష్ఠ)**

దేశంలో రాష్ట్రంలో పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు కనుగుణంగా హమాలి కార్మిక లకు ఎగుమతి దిగుమతి రేట్లు పెంచ కోవాల్సిన అవసరం ఉందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మిట్టగనుపుల ముత్యాలు అన్నారు. స్థానిక కోదాడ పట్టణంలోని గుడిబండ రోడ్డులో ఫర్టిలైజర్ మరియు సీడ్స్ ఎరువుల బస్తాల ఎగుమతి, దిగుమతి రేట్ల అగ్రిమెంట్పై సమావేశం నిర్వహించుకో వడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడు తూ దేశం లో రాష్ట్రం లో రోజు రోజుకు డీజిల్, పెట్రోల్, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి పోతున్న క్రమంలో కార్మికులు కష్ట పడి పని చేస్తున్న రోజు వారిగా వచ్చే కూలి సరిపోవడం లేదని పెరిగే ధరల కనుగుణంగా ఈరోజు ఫర్టిలైజర్ మరియు సీడ్స్ ఎరువు బస్తాల ఎగుమతి దిగుమతి పెంచు కోవడం జరిగిందని వారు అన్నారు. గతంలో ఉన్న దాని కంటే నేడు 19 శాతం రేట్లు పెంచుకోవడం జరిగిందని, కష్టపడి పని చేసుకుంటున్నా హమాలీ కార్మికులకు నేటికీ సొంత ఇల్లు లేక పట్టణాలకు వలస వచ్చి అద్దె ఇళ్లల్లో ఉంటూ జీవనం కొన సాగిస్తున్నారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం, అర్హులైన హమాలీ కార్మికులను గుర్తించి వారికి ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, రోజు రోజుకు పెరుగుతున్న ధరలను ప్రభుత్వాలు కట్టడి చేయాలని వారు అన్నారు. చర్చలకు వచ్చిన యాజమాన్యం సాను కూలంగా స్పందించారని రాష్ట్రంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న సంఘటిత, సంఘటితంగా కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కొత్తూరు పూర్ణయ్య, ఒరుగంటి వెంకన్న, శ్రీనయ్య, రెడ్డి రంగారావు, కార్మికులు వి రాముడు, ఎం రామారావు, వీరయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కమిటీలు శాసనసభలకు వెన్నుముక లాంటివి

- **శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**హైదరాబాద్ --ఆగస్టు 13( సత్య నిష్ఠ)**

కమిటీలు శాసనసభలకు వెన్నుముక లాంటివని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్ లో , తెలంగాణ శాసన మండలి ప్రివిలేజెస్ ( విశేషాధికార) కమిటీ , ప్రభుత్వ హామీల కమిటీ , సభలో ప్రతుల వితరణ కమిటీల ప్రారంభోత్సవ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్ , దండే విఠల్ , చల్లా వెంకట్రామిరెడ్డి , కోటి రెడ్డి , నవీన్ కుమార్ , నెల్లికంటి సత్యం , శంకర్ నాయక్ , భాను ప్రసాద రావు , తాతా మధు , రవీందర్ రావు , శాసన మండలి సెక్రెటరీ డా. నరసింహ చార్యులు , శాసన సభ సెక్రెటరీ ఆర్ . తిరుపతి , తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " కమిటీలు శాసన సభలకు వెన్నెముక వంటివని ఆయన తెలిపారు. తెలంగాణ శాసన సభ కమిటీలల్లో చురుకుగా పని చేస్తే మేధస్సు , అనుభవం పెరుగుతుందని ఆయన చెప్పారు. కమిటీలో సభ్యులుగా ఉండటం బాధ్యతగా భావించాలని, అలసత్వం వహించవద్దని ఆయన వివరించారు. గతంలో తాను మూడు పర్యాయాలు పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు వివిధ పార్లమెంట్ కమిటీలల్లో సభ్యునిగా పని చేశానని , ఆ అనుభవం ఎంతో మేలు చేసిందని వివరించారు. కమిటీ చైర్మన్ లు , సభ్యులు స్టడీ టూర్ లు నిర్వహించి , మెరుగైన సేవలను చట్టసభలకు అందించాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ప్రోటోకాల్ విషయంలో ఎమ్మెల్సీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని , లేకుంటే ప్రివిలేజ్ కమిటీ ద్వారా చర్యలు తీసుకుంటామనిఆయన హెచ్చరించారు. అలాగే డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ" తెలంగాణ శాసన మండలిలో కమిటీలు నియమించుకో వడం శుభపరిణామం అన్నారు. సభ మర్యాదలను , గౌరవాన్ని కాపాడే విధంగా కమిటీలు పని చేయాలని ఆయన తెలిపారు. కమిటి సభ్యులందరిని కలుపుకుని వెళుతూ , తన కర్తవ్యాన్ని నిర్వహిస్తానని డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ వివరించారు.

## చిట్యాలలో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే కార్యక్రమం

**నల్లగొండ - ఆగస్టు 13 (సత్య నిష్ఠ)**

చిట్యాల పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ,మండల అధ్యక్షులు పీకే వెంకన్న ముదిరాజ్ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని, మండల కేంద్రం జిల్లా కేంద్రాలలో స్థానిక యువత విద్యార్థుల తోటి జాతీయ జెండాలు ప్రదర్శన చేసుకుం టూ కార్యక్రమం నిర్వహించాలని పిలుపు లో భాగంగా బుధవారం చిట్యాల పట్టణ కేంద్రంలో స్థానిక కనకదుర్గ ఆలయం నుండి మార్కెట్ యార్డ్ వరకు బిజెపి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు యువతతో కలిసి జాతీయ జెండాలు చేత పట్టుకుని ర్యాలీ తీసి భారతదేశం యొక్క




గొప్పతనం జాతీయ పతాకం యొక్క ఔన్నత్యాన్ని తెలియజేయడం జరిగింది మనకు స్వాతంత్రం అందించిన మహనీయులు తలుచుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మైల నరసింహ గారు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్ చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సుంచు శీను మండల ప్రధాన కార్యదర్శి పున్నం విష్ణు మాస శ్రీనివాస్ గారు పొట్లపల్లి నరసింహ కూరెళ్ల శ్రీనివాస్ కన్నబోయిన మహాలింగం గారు గంజి గోవర్ధన్ నరేంద్ర చారి, జయరపు రామకృష్ణ వరికుప్పల నరసింహ చిట్యాల మండల పట్టణ బిజెపి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు స్థానిక యువత పాల్గొన్నారు పాల్గొన్నారు.

# వృద్ధాప్య పింఛన్ల దరఖాస్తులను అధికారులు స్వీకరించాలి

- **ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ**



**నల్లగొండ-ఆగస్టు 13 (సత్య నిష్ఠ)**

ప్రభుత్వ అధికారులు స్వీకరిస్తున్న పెన్షన్ల దరఖాస్తుల్లో వృద్ధాప్య పింఛన్ల దరఖాస్తులను కూడా తప్పనిసరిగా స్వీకరించాలని 'ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ' వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వృద్ధాప్యంలో ఆసరా కోసం ఎంతోమంది వయోవృద్ధులు ఎదురుచూస్తున్నారని, వారి పరిస్థితిని అర్థం చేసుకుని దరఖాస్తులు సమర్పించడానికి అవకాశం కల్పించాలన్నారు. ప్రస్తుతం అధికారులు చేపడుతున్న పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో వృద్ధాప్య పెన్షన్లను మినహాయించకుండా, వారి నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి వృద్ధునికి పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

## 16న ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

- **విద్యార్థులకు కంప్యూటర్, కరాటే శిక్షణ శిబిరం ప్రారంభం**

**నల్లగొండ-ఆగస్టు 13 (సత్య నిష్ఠ)**

నర్రా రాఘవరెడ్డి స్మారక ప్రజా వైద్యశాల మరియు ఎంవిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షుగర్, బీపీ, ఫిట్స్, పక్షవాతం రోగులకు 2026 ఆగస్టు 16 మూడో ఆదివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంవిఎన్ ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పీ నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జబ్బులు ఉన్నవారు 2,3 రోజులకు ముందే టెస్టులు చేసుకుని, ప్రస్తుతం వాడే మందులు డాక్టర్ రాసిన స్లిప్పులు మరియు పరీక్ష రిపోర్టులు తీసుకొని రావాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గోపాలం శివన్నారాయణ పాల్గొంటారు. ఇంటర్, డిగ్రీ తోపాటు పై చదువులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మా సంస్థ ఆధ్వర్యంలో లికంప్యూటర్, కరాటే శిక్షణ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కంప్యూటర్ నేర్చుకోవాలన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. స్థలం: ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం, సిపిఎం కార్యాలయం వద్ద, బస్టాండ్ రోడ్, నల్లగొండ. ఇంకా ఇతర వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను 9490098311, 9959342190, 9912249494 సంప్రదించగలరని కోరుతున్నాం.